# అసెంబ్లీ మీడియా హాల్‌లో భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియా సమావేశం

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) ప్రతినిధి సెప్టెంబర్ 4: తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక సెప్టెంబర్ 17 సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించకుండా గత పాలకులు వ్యవహ రించారు. తెలంగాణ సిద్ధించాక విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించే అవకాశం కాంగ్రెస్‌కు వచ్చింది. విమోచన దినోత్సవాన్ని నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అలోచన చేయడం లేదు. మజ్లీస్ కు భయపడి విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదు.

విమోచన దినోత్సవాన్ని జరపకుండా భారాస జాతీయ సమైఖ్య దినంగా జరుపుకుంది. విమోచన దినోత్సవంను అధికారికంగా జరపకుండా, రజాకార్లు ఊచకోత కోసిన చరిత్రను కనుమరుగు చేస్తున్నారు. తెలంగాణ సిద్ధిస్తేనే ఆత్మ గౌరవం సాధ్యమని కేసీఆర్ సినిమా డైలాగులు కొట్టారు.



అధికారంలోకి వచ్చాక మజ్లీస్ కు భయపడి విమోచన దినోత్సవాన్ని నిర్వహించలేదు. పదేళ్ల భారాస విమోచన దినోత్సవాన్ని జరపకపోవడం వల్ల ప్రజలు బుద్ధి చెప్పారు. అప్పట్లో తెలంగాణ నుంచి కొన్ని జిల్లాలు కర్నాటక, మహారాష్ట్ర కలిశాయి, అక్కడ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుంటే.. తెలంగాణలో ఎందుకు నిర్వహించడం లేదు.

17 సెప్టెంబర్ 1948 ఏ విధంగా విలీన దినోత్సవం అవుతుందో మేధావులు చెప్పాలి. తెలంగాణకు సిద్ధించిన స్వాతంత్ర్య దినోత్సవంగా సెప్టెంబర్ 17ను జరుపుకోవాలి. పాలకులు రజాకార్ల వారసులైన మజ్లీస్ పార్టీకి తలొగ్గుతున్నారు, అందుకే విమోచన దినోత్సవం జరపడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలి. అమీర్ అలీఖాన్ ను ఎమ్మెల్సీ చేశారు కానీ ఓవైసీకి భయపడి మంత్రి పదవి ఇవ్వడం లేదు.ఆనాటి రజాకార్ల వారసులే నేటి ఎంఐఎం నాయకులు, అందుకే వారికి బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలకులు భయపడ్డారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా ఎందుకు నిర్వహించడం లేదో, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలి.

## చెన్నరెడ్డిపల్లె లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేత




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 4: నవాబుపేట్ మండలం చెన్నరెడ్డి పల్లె లో గ్రామంలో ప్రాథమిక పాఠశాల 50 మంది విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాగులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాధికారి రాజు నాయక్, లైన్స్ క్లబ్ సభ్యులు శ్రీకాంత్, జి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థు తల్లిదండ్రులు గవర్నమెంట్ పాఠశాలలో చదివించాలి ప్రైవేటు పాఠశాలలకు మీ పిల్లలని పంపకండి. గవర్నమెంట్ పాఠశాలలో అన్ని వసతులు ఉన్నాయి గవర్నమెంట్ పాఠశాలలో చదివిన ఎంతోమంది ఉన్నత స్థానంలో ఉన్నారు కాబట్టి మీరు కూడా పిల్లలని గవర్నమెంట్ పాఠశాలకే పంపించి మంచి ఉపాధ్యాయులు మంచి విద్యను బోధిస్తారు మీ పిల్లలకు క్రమశిక్షణతో పాటు నాణ్యతమైన విద్యను అందిస్తారని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమా లో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ , శ్యాంసుందర్ రెడ్డి రాములు, గోపాల్ గౌడ్, మహేందర్ కుమార్, మరియు గ్రామస్తులు మాజీ సర్పంచ్, యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంత నర్సిములు, బడుగుల ఆనంద్, జైపాల్, రవి, కేశవులు, రామకృష్ణ విద్యార్థుల తల్లిదండ్రులు మరి గ్రామస్తులు ఈ పాల్గొన్నారు.

## వరద బాధితులకు జిల్లా నుంచి 18 వాహనాలలో 40 వేల మందికి ఉదయం అల్పాహారం

### జిల్లా కలెక్టర్ వెల్లడి



రాజమహేంద్రవరం, సెప్టెంబర్4 (వాయిస్ టుడే): విజయవాడ వరద ముంపు ప్రాంతానికి తూర్పుగోదావరి జిల్లా నుండి బుధవారం తెల్లవారుజామున మూడోరోజు ఉదయం అల్పాహారాన్ని పంపించినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా దాతృత్వం చాటుతున్న కాంట్రాక్టర్లు, కంపెనీ ప్రతినిధులు, వివిధ అసోసియేషన్స్, వ్యక్తులకి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.అధికారులు, సిబ్బంది తెల్లవార్లూ పని చేస్తూ పంపిణీ ప్రక్రియ పర్యవేక్షణ చేశారని అన్నారు. 18 వాహనాలు ద్వారా 40 వేల మందికి అల్పాహారం, ఒక లక్ష బిస్కెట్ ప్యాకెట్లు, 1,94,300 వాటర్ ప్యాకెట్లు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా నుంచి తెల్లవారుజామున 2 గంట లకు వివిధ ప్రాంతల నుంచి బయలు దేరిన వాహనాలు ఉదయం 5.15 కి విజయవాడ చేరుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## సతీష్ కుమార్ లాంటి ఉపాధ్యాయులు సమాజానికి అవసరం

### రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్



నెల్లూరు, సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే) ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువు ఉపాధ్యాయులను రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక దర్గామిట్ట పోలీసు పెరేడ్ గ్రౌండ్ సమీపంలో ఉన్న అవెన్యూ పాఠశాల సమావేశ మందిరంలో రోటరీక్లబ్ నెల్లూరు సౌత్ వారు నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పలువురు ప్రముఖ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు శ్రీహరి మాట్లాడుతూ నెల్లూరు ఆర్ ఎస్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు మరియు రక్త దాత, సమాజ సేవకుడు సతీష్ కుమార్ ను తమ క్లబ్ తరపున ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి సన్మానించడం తమకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పలు సేవా సంస్థలలో సభ్యునిగా అనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, తమ క్లబ్ కార్యదర్శిగా,అధ్యక్షునిగా ఉన్న సమయంలో మూడున్నర లక్షల రూపాయలు వారి మిత్రులు, పాఠశాల విద్యార్థుల ద్వారా సేకరించి పల్స్ పోలియో కార్యక్రమానికి రోటరీ ఫౌండేషన్కు పంపిన గొప్ప వ్యక్తి సతీష్ కుమార్ అని కొనియాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి మలిక బేగం సభ్యులు, అవార్డు గ్రహీతలు పాల్గొన్నారు. పోలీసుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది అని వివరించారు.

## శ్రీ లక్ష్మి నృసింహ నిత్యా కళ్యాణ మహోత్సవం.. ఆలయ పురవీధుల్లో స్వామివారి సేవ ఊరేగించారు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ నిత్య కళ్యాణం.. ఆలయ పురవీధుల్లో స్వామివారి సేవ మేళతాళ్లతో ఊరేగించారు.మండపం నిండా భక్తితో కళ్యాణంలో దంపతులు..వేద మంత్రాలతో ఆలయ అర్చకులు వేదపండితులు మంగళ వాయిద్యాలతో స్వామివారి కళ్యాణం మాంగళ్యధారణ మహోత్సవం వైభవంగా జరిగింది.. వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు.. యాదగిరిశుని నామస్మరతో మారుమోగిన క్షేత్రం..



# ఫిర్యాదుదారులతో మర్యాదగా నడుచుకోవాలి

**ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్**

**జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన ఎస్పీ..**

**లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి..**

**ఫిర్యాదుల పై సత్వరం చర్యలు..**

జంగారెడ్డిగూడెం, సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే) పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని, ఫిర్యాదు తీసుకున్న వెంటనే రసీదు ఇవ్వాలని జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్ ఆదేశించారు. జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ ను ఎస్పీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వాతావరణంలోని మార్పులు కారణంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జల్లేరు వాగుకు ఎక్కువ వరద నీరు వచ్చి చేరటం వలన జల్లేరు వాగు గేటులను ఎత్తి దిగు ప్రాంతాలకు నీటిని విడిచిపెడుతున్న క్రమంలో జల్లేరు వాగు ప్రవాహం జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల నుండి ప్రవహిస్తూ ఉంటుందని ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఇతర శాఖల



అధికారులతో కలిసి ముందస్తు చర్యలలో పోలీసు యంత్రాంగం పాల్గొనాలని ఎస్పీ సూచించారు.

ముందుగా జిల్లా ఎస్పీ స్టేషన్ లో నిర్వహిస్తున్న రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. అక్కడ నిర్వహిస్తున్న రికార్డులవిషయంపై మహిళా కానిస్టేబుల్ ని అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ సెంటర్లో పనిచేసే మహిళా సిబ్బంది పోలీస్ స్టేషన్ కి పిఆర్ఓ అని ప్రతి ఒక్క ఫిర్యాది తో మర్యాదగా నడుచుకోవాలని, రసీదు ఇవ్వాలని ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. అంతేకాకుండా ఫిర్యాదు విషయం ఎస్ హెచ్ ఓ కి వెంటనే తెలియచేసి ఫిర్యాదు పై సత్కార పరిష్కారం జరిగేలగా చూడాలని ఎస్పీ పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన కామెంట్ కంట్రోల్ ద్వారా వివిధ ప్రాంతాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు. జంగారెడ్డిగూడెంలో పలు ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ద్వారా తరచుగా పర్యవేక్షణ చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా నిరోధించాలని ఎస్పీ ఆదేశించారు.సీసీ కెమెరాలు లేనటువంటి ప్రదేశాలలో సీసీ కెమెరాలు పబ్లిక్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసుకోవాలని, వాటిని పోలీస్ స్టేషన్ లో ఉన్న కమాండ్ కంట్రోల్ లకు అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఎస్పీ పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ప్రో యాక్టివ్ గా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని ప్రతి ఒక్కరు ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని సూచించారు. పోలీసు ప్రతిష్టను పెంచే విధంగా ఉద్యోగ నిర్వహణ చేయాలని పోలీస్ సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర, జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ రాజేష్, ఎస్సై జబీర్ పాల్గొన్నారు.



## ఇథనాల్ పరిశ్రమ రద్దు ఉద్యమానికి మద్దతు తెలిపిన బీసీ విద్యార్థి సంఘము రాష్ట్ర కార్యదర్శి డా.ఈసవేని మనోజ్ యాదవ్

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) ప్రతినిధి సెప్టెంబర్ 4: నిర్మల్ జిల్లా దిలవార్పూర్ మండల,గుండంపల్లి గ్రామాల మధ్య ఏర్పాటు చేయబోతున్న ఇథనాల్ పరిశ్రమను రద్దు చేయాలని కోరుతూ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యర్యంలో గత 43 రోజులుగా చేస్తున్న దీక్షకు బుధవారం నాడు బీసీ విద్యార్థి సంఘము రాష్ట్ర కార్యదర్శి డా.ఈసవేని మనోజ్ యాదవ్ సందర్శించి దీక్షకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా డా.ఈసవేని మనోజ్ యాదవ్ మాట్లాడుతూ దిలవార్పూర్ మండలం లో ఏర్పాటు చేయబోతున్న ఇథనాల్ పరిశ్రమను వెంటనే తొలగించాలని పరిశ్రమ వల్ల జల కాలుష్యం,వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణం పాడు అవుతుందని భవిష్యత్ లో అటు పంటలకు ఇటు ప్రజల ఆరోగ్యానికి ఎంతో నష్టం వాటిల్లే అవకాశం ఉందని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే ఇటువంటి పరిశ్రమను వెంటనే ఇక్కడి నుండి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది.లేదంటే ఉద్యమం ఉవ్వెత్తున చేస్తామని పరిశ్రమ రద్దు కై ఎంత వరకు అయిన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హావర్గా ముత్యం,ఆర్గుల రమణ,గణేష్ ,పీసరి శైలేశ్వర్,పసుల పవన్,కోడె రాజశేఖర్, కోడె నడిపి ముత్యం,కుంట ముత్యం,గంగారెడ్డి,బైండ్ల మురేశ్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## సమయం పాటించని విన్నర్ ఒలంపియాడ్ స్కూల్

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) ప్రతినిధి సెప్టెంబర్ 4: ప్రభుత్వ నియమాలను తుంగలో తొక్కుతున్న విన్నర్ ఒలింపియాడ్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని DEO కార్యాలయం లో సమాచారం హక్కు చట్టం కింద దరఖాస్తు ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజర్ సెక్రెటరీ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విన్నర్ ఒలింపియాడ్ స్కూల్ ప్రభుత్వ గైడెన్స్ ఏ మాత్రం పాటిస్తే లేరు విన్నర్ యాజమాన్యం తమ ఇష్టం వచ్చినట్టు ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్కూల్ ని నడుపుతున్నారు ప్రభుత్వం ఆదేశించిన స్కూల్ టైం టేబుల్ నీ పాటిస్తాలేరు ఉదయం 8 నుంచి రాత్రి 8 వరకు స్కూల్ నీ నడుపుతున్నారు... ఈ విషయం తెలిసిన మండల జిల్లా విద్యాధికారులు చూసి చూడనట్టు గా వ్యవహరిస్తున్నారు అంతేకాకుండా ఈ విద్యా సంస్థకు ఎటువంటి పర్మిషన్ లేకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా సెలబస్ ని నడుపుతున్నారు ఐఐటి, జేఈఈ ,మెయిన్స్ వంటి ఫేక్ మాటలు చెప్పి అడ్మిషన్ చేయించుకొని విద్యార్థులపై ఒత్తిడి చేస్తూ సిలబస్ నిర్వహిస్తున్నారు. ఈ విషయం ఉన్నత అధికారులకు తెలిసిన కూడా విన్నర్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అని టీ జ వి పి గా ప్రశ్నిస్తున్నాం అలాగే రోడ్డు పక్కన 500 మీటర్ల దూరంలో విద్యాసంస్థలు నడపాలని ప్రభుత్వం గైడెన్స్ వచ్చింది వాటిని పక్కన పెడుతూ ఇష్టం వచ్చినట్టు తమకు నచ్చినట్టు మేము ఎవరి మాటలు వినం ఉన్నత అధికారులు కు సంబంధం లేకుండా నిర్మల్ పట్టణంలో విద్యాసంస్థలు నడుపుతున్నారు ఈ విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోకపోతే ఉద్యమాలు నిర్వహిస్తామని జరగబోయే పరిణామాలకు ఉన్నతాధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేస్తున్నాం



## సురక్షితంగా కాకినాడ చేరుకున్న 10 మంది తమిళనాడు మత్స్యకారులు

కాకినాడ, సెప్టెంబర్ 4 (వాయిస్ టుడే ప్రతినిధి) తుఫాను కారణంగా బంగాళాఖాతం లో చిక్కుకున్న చెన్నై ఫిషింగ్ బోట్ , బోట్ లో ఉన్న 10 మంది మత్స్యకారులను భారత తీర రక్షక దళం (ఐసిజిస్ పహరేదార్) రక్షించింది. చెన్నైకు చెందిన మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ పది మంది సిబ్బందితో ఆగస్ట్ 23న బయలుదేరినట్లు, పడవలోని సాంకేతిక లోపం కారణంగా తుఫానులో చిక్కుకున్నట్లు విశాఖపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ కు బోట్ యజమాని నుండి సందేశం అందగా, వెంటనే కోస్ట్ గార్డ్ మత్స్యకారుల ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు చేపట్టారు.తప్పిపోయిన పడవను కోస్ట్ గార్డ్ చెందిన సముద్ర పహరేదార్ షిప్ ఈనెల ఒకటవ తేదీ సముద్ర తీరం నుండి 100 ఎన్ ఎం వద్ద గుర్తించి 10 మంది ని రక్షించింది. మూడో తేదీ 10 మంది మత్స్యకారులను ఆంధ్ర ప్రదేశ్ మారిటైమ్ బోర్డు అధికారులు పంపిన టగ్ ద్వారా కాకినాడ కస్టమ్స్ జెట్టికు సురక్షితంగా తీసుకువచ్చారు. కోస్టల్ సెక్యూరిటి పోలీస్ అధికారులు ఐజీ గోపీనాథ్ జెట్టి మరియు ఎస్పీ రవివర్మ గారి ఆదేశాల మేరకు నార్త్ డీఎస్పీ కాళీదాస్ కాకినాడ నుండి రెస్క్యూ ఆపరేషన్‌ను చివరి వరకు పర్యవేక్షించారు.

## రైతుల పరిహారం కోసం సర్వే

నడిగూడెం: సెప్టెంబర్ 4. వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలం రామాపురం, ఈకే పేట గ్రామాల్లో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతుల వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు నిమ్మ పిచ్చయ్య, ఉప్పయ్య, తదితరులు. ఈ కార్యక్రమంలో రైతులు గాలి కోటిరెడ్డి మంగమ్మ , ఏనుగులఅప్పారావు , ఈదాసైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

